# ప్రజా పాలనకు దరఖాస్తుల వెల్లువ

## హామీలన్నీ నెరవేరుస్తాం: ఎమ్మెల్యేలు బుయ్యని, రామ్మోహన్‌రెడ్డి



తాండూరు: 19వ వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



కులకచర్ల: వీరాపూర్‌లో దరఖాస్తులు తీసుకుంటున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

తాండూరు, జనవరి 2: అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాండూరు నియోజకవర్గంలోని తాండూరు పట్టణంలో 19వ వార్డుతో పాటు, తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాలలో ఆరు గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దరఖాస్తు కేంద్రాల వద్ద అధికారులు, ప్రభుత్వ సిబ్బంది దరఖాస్తులను ప్రజల నుంచి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో తాండూరుకు ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

**బషీరాబాద్:** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారెంటీ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని నీళ్లపల్లి, మైల్వార్, బషీరాబాద్, జీవన్గి గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరుణఅజయ్‌ప్రసాద్, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, సర్పంచ్‌లు వసంత, సువర్ణ, ప్రియాంక, నవనీత పాల్గొన్నారు.

**కులకచర్ల:** ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం చౌడాపూర్ మండల పరిధిలోని విఠలాపూర్, వీరాపూర్, చౌడాపూర్ గ్రామాలను పర్యటించారు. విఠలాపూర్‌లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. చౌడాపూర్‌లో కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. వీరాపూర్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు స్వీకరించారు. ఆయ కార్యక్రమాల్లో కులకచర్ల ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్‌కుమార్, తహసీల్దార్ ప్రభు, అధికారులు ఉమేశ్, లింగప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం, దామోదర్‌రెడ్డి, వెంకటయ్య, వీరారెడ్డి, ఉమాపతిరెడ్డి, సువర్ణ, మల్లేశ్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పెద్దేముల్:** ఆరు గ్యారెంటీల కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని ప్రజాపాలన మండల స్పెషల్ ఆఫీసర్ లలిత కుమారి, మండల తహసీల్దార్ కిషన్, జడ్పీటీసీ ధారాసింగ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రుద్రారం, బండపల్లి, మారేపల్లి, నాగులపల్లి, గోపాల్‌పూర్ గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. బండపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కేశవులు దరఖాస్తు చేసుకున్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట:** బొంరాస్‌పేట మండలంలోని లింగన్‌పల్లి, బొట్లవానితండా, మహంతిపూర్, దుప్‌చెర్ల, దుద్యాల మండలంలోని ఈర్లపల్లి, సంత్రకుంటతండాల్లో గ్రామ సభలను నిర్వహించి ఆరు గ్యారెంటీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అర్హుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి, తహసీల్దార్లు వెంకటేశ్, దానయ్య, ఎంపీడీవో వెంకన్‌గౌడ్, డీటీ రవికుమార్, ఆర్ఐ రవిచారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**కొడంగల్:** పారదర్శకంగా పథకాలను అందించే విధంగా ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తులు తీసుకుంటున్నట్లు ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ తెలిపారు. మంగళవారం మండలంలోని రావులపల్లి, అన్నారం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన గ్యారెంటీలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా టేకల్‌కోడ్‌లో అధికారులు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు.

**దోమ:** ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా అధికారులు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ అనసూయ, ఎంపీడీవో జయరాం అన్నారు. మండల పరిధిలోని లింగన్‌పల్లి, అయినాపూర్, బడెంపల్లి, కొండాయ పల్లి, గొడుగోనిపల్లి, దోర్నాల్‌పల్లి, బట్లచందారం గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు.

**మర్పల్లి:** అర్హులైన ప్రతి ఒక్కరూ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ గణేశ్, ఎంపీడీవో రాజమల్లయ్య అన్నారు. మండలంలోని బుచన్‌పల్లి, దామస్తాపూర్, పిల్లిగుండ్ల, గుండ్లమర్పల్లి గ్రామాల్లో ప్రజాపాలన అభయహస్తం పథకాలకు గ్రామసభ నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మధుకర్, ఏపీవో అంజిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

**ధారూరు:** మండల పరిధిలోని కేరెళ్లి, అల్లీపూర్, నాగారం, పులిచింతల తండా గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మల్లేశం, ఎంపీడీవో చెన్నారెడ్డి, గ్రామ సర్పంచ్ నర్సింహా రెడ్డి, తహసీల్దార్ భువనేశ్వర్, ఎంపీవో షఫీఉల్లా, ఏపీవో సురేశ్‌కుమార్, ఏవో ఝాన్సీలక్ష్మి, ఏఈవో సంజీవ్ రాథోడ్ పాల్గొన్నారు.

**యాలాల:** మండల పరిధిలోని బషీర్‌మియా తండాలో ఎంపీడీవో పుష్పలీల, స్పెషల్ ఆఫీసర్ శంకర్ నాయక్, ఎంపీవో యాదయ్య, సర్పంచ్ మిత్రు నాయక్ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.




పెద్దేముల్ : బండపల్లి గ్రామంలో దరఖాస్తు చేసుకుంటున్న తెలంగాణ ఉద్యమకారుడు కేశవులు

## సేకరించిన ధాన్యాన్ని ఎఫ్‌సీఐకి తరలించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్, జనవరి 2 : సేకరించిన వరి ధాన్యాన్ని మిల్లింగ్ చేసి వెంటనే ఎఫ్‌సీఐకి తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కస్టం మిల్లింగ్ రైస్ ( సీఎంఆర్ ) పై సంబంధిత రైస్ మిల్లర్లతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైస్ మిల్లర్ల వద్ద ఉన్న మిగులు బియ్యాన్ని వెంటనే ఎఫ్‌సీఐకి డెలివరీ చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు వారి వారి కెపాసిటీ ప్రకారం ధాన్యాన్ని మిల్లింగ్ చేసి సీఎంఆర్‌కు పెట్టాలని అన్నారు. ప్రస్తుత కాలానికి సంబంధించిన వారిని కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన వెంటనే రైస్ మిల్లర్లు అన్ లోడ్ చేసుకుని ధ్రువీకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

పరిగి, జనవరి 2 : పరిగి-షాద్‌నగర్ రోడ్డుపై జరుగుతున్న బీటీ పనులను మంగళవారం పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు నాణ్యతగా చేపట్టాలని ఆయన సూచించారు. పనులు సాధ్యమైనంత త్వరగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకుడు సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చంద్రకళ

వికారాబాద్, జనవరి 2: అధికారులు, ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందించాలని వికారాబాద్ ఎంపీపీ చంద్రకళ అన్నారు. మంగళవారం వికారాబాద్ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకాన్ని ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సత్తయ్య, ఎంఈవో బాబుసింగ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, ఎంపీవో నాగరాజు, సర్పంచ్‌లు మాధవరెడ్డి, రాములునాయక్, ఆంజయ్య, తిరుపతిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎర్రవల్లి జాఫర్, ఎంపీటీసీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన శిఖం భూమి స్వాధీనం



దిర్సంపల్లిలో శిఖం భూమి ఆక్రమణపై విచారణ చేస్తున్న అధికారులు

దోమ, జనవరి 2: ఆక్రమణకు గురైన దిర్సంపల్లి కుడి చెరువు శిఖం భూమి ప్రభుత్వ భూమిగా తేల్చిన తహసీల్దార్ పురుషోత్తం, ఇరిగేషన్ అధికారులు ఆ భూమిని స్వాధీనం చేసుకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రైతులు ఆదివారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేయడంతో స్పందించిన అధికారులు మంగళవారం దిర్సంపల్లి గ్రామానికి చేరుకొని విచారణ చేశారు. కుడి చెరువు శిఖం భూమిని సర్వే చేసి ప్రభుత్వ శిఖం భూమిగా తేల్చారు. కబ్జాదారుడు భగవంత్‌రెడ్డిని ఆ స్థలాన్ని ఖాళీ చేయవలసిందిగా తహసీల్దార్, ఇరిగేషన్, పోలీసు అధికారులు హెచ్చరించారు. ఒక వేళ నిబంధనలను ధిక్కరించి మళ్లీ పొలంలోకి వెళితే క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రవిగౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య, రఘురామ్, గ్రామ రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్, జనవరి 2 : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సిబ్బంది, పోలీస్ అధికారులు నివాసం ఉండే క్వార్టర్స్‌ను, వాటర్ ప్లాంట్, గ్యాస్ ఆఫీస్, స్టోర్ రూమ్, పోలీస్ గెస్ట్ హౌస్, ఆర్మడ్ హెడ్ క్వార్టర్స్‌లోని వివిధ భాగాలను, డీపీవోలోని గార్డ్సలను, షటిల్ కోర్ట్, జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరిసరాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వాటర్ ప్లాంట్‌లో నీటి నాణ్యతను పరిశీలించి పోలీస్ అధికారులకు, సిబ్బందికి శుభ్రమైన తాగు నీటిని అందించాలని సూచించారు. దోబీ రూమ్, బార్బర్ రూమ్‌ల ద్వారా సిబ్బంది అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహకరించాలన్నారు. గ్యాస్, వాటర్ ప్లాంట్, స్టోర్ రూమ్ కు సంబందించిన పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, ఆర్ఐలు సూరపునాయుడు, అంజాద్ పాషా, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటా రామమందిర అక్షింతల వితరణ



రాఘవపూర్‌లో అయోధ్య రామమందిరం అక్షింతలను ఊరేగిస్తున్న దృశ్యం

పరిగి టౌన్, జనవరి 2: అయోధ్య నుంచి తీసుకువచ్చిన రామమందిర అక్షింతలను మంగళవారం పరిగి మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం నుంచి ఊరేగింపుగా బయలుదేరి ఇంటింటా అక్షింతలను వితరణ చేశారు. ఈ నెల 22న అయోధ్యలో రామమందిరంలో విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆ రోజు అన్ని గ్రామాల్లోని హిందూ దేవాలయాలను అలంకరించి ప్రత్యేక భజనా కార్యక్రమాలు నిర్వహించాలని, సాయంత్రం వేళలో ఇంటి ముందు దీపాలు వెలిగించాలని హిందూ ఉత్సవ కమిటీ నాయకులు సూచించారు. కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, హన్మంతురెడ్డి, యాదగిరి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.